# నవతరం
నేటితరం కోసం...

హైదరాబాద్ | బుధవారం, జనవరి 14, 2026 | సంపుటి:11 | సంచిక : 263 | పేజీలు: 8 | వెల : రూ.5




**మున్సిపల్ ఎన్నికల్లో నంబర్‌వన్‌గా నిలుస్తాం**

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు.. తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఈసీ**

మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడి

నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధిక ఓటర్లు



**సాహిత్య లోకానికి తీరని లోటు**

ప్రముఖ కవయిత్రి రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ కన్నుమూత



**ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ సరికొత్త చరిత్ర**

ఖరీఫ్‌లో 70.82 లక్షల టన్నుల కొనుగోళ్లు పూర్తి

దేశంలో ఏ రాష్ట్రం సాధించని రికార్డు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



## ప్రాజెక్టుల భూసేకరణకు వేగం పెంచాలి

**ప్రాజెక్టుల కింద బ్రాంచి, పిల్లకాలువల పనులు ఆలస్యం కాకూడదు**

**భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఇంజినీర్లకు ఆదేశం**

**నీటిపారుదల శాఖపై సీఎం ప్రత్యేక సమీక్ష**

**చనాఖా--కోర్ట, సదర్మాట్, చిన్నకాళేశ్వరం ప్రాజెక్టులపై దృష్టి**

**మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల డిజైన్లు కేంద్రానికి పంపాలన్న సూచన**

హైదరాబాద్: రాష్ట్రంలో చేపడుతున్న ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల కింద బ్రాంచి కాలువలు, పిల్లకాలువల వ్యవస్థను సకాలంలో పూర్తి చేయడానికి అవసరమైన భూసేకరణను వేగంగా పూర్తిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇంజినీర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణలో జాప్యం వల్ల ప్రాజెక్టుల ప్రయోజనాలు రైతులకు ఆలస్యంగా చేరుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 16న ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చనాఖా--కోర్ట ఎత్తిపోతల పంపులు, సదర్మాట్ బ్యారేజీ పనుల పురోగతిపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గంలోని చిన్నకాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనుల పరిస్థితిపై కూడా సమీక్షించారు. పనుల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకు తీసుకెళ్లాలని, అవసరమైన నిర్ణయాలను వేగంగా తీసుకోవాలని అధికారులను సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన

(మిగతా 2వ పేజీలో)



## సార్లంకపల్లె బాధితులకు సీఎం అండ.. ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు, తక్షణసాయం

**కాకినాడ సార్లంకపల్లె అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు కొత్త ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశం**

**తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయం**

**డాక్యుమెంట్ల జారీకి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచన**

అమరావతి: కాకినాడ జిల్లా, సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలిచారు. ఈ ఘటనపై హోంమంత్రి అనిత, ఇతర ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం సంక్రాంతి పండుగ వేళ జరిగిన ఈ ప్రమాదంలో 38 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమవడం పెను విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, బాధితులకు శాశ్వత పరిష్కారంగా కొత్త ఇళ్లను మంజూరు చేయాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. కొత్త ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు వారికి అవసరమైన వసతి, ఆహారం అందించి అండగా నిలవాలని సూచించారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇతర ముఖ్యమైన పత్రాలను తిరిగి జారీ చేసేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. బాధితులకు అందుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. బాధితులకు ఎలాంటి లోటు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చంద్రబాబు పేర్కొన్నారు.



## ఇరాన్‌లో అగ్నికాండ

**ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో 2,003కు చేరిన మృతుల సంఖ్య**

**వీధుల్లోకి వెల్లువెత్తిన ప్రజాగ్రహం, దగ్ధమైన బ్యాంకులు- దుకాణాలు**

**ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిపివేతతో జనజీవనం అస్తవ్యస్తం**

**నిరసనకారులపై ఉక్కుపాదం, వేల మందిపై అరెస్టులు**

**ట్రంప్ వ్యాఖ్యలతో అంతర్జాతీయ రాజకీయాల్లో ఉద్రిక్తత**



దుబాయ్/వాషింగ్టన్: ఇరాన్‌లో ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల్లో పేరుకుపోయిన ఆగ్రహం అగ్నిపర్వతంలా పేలుతోంది. వేలాదిగా జనం వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నిరసనలు తెలుపుతున్నారు. ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వాహనాలు, ఏటీఎంలకు నిప్పంటిస్తున్నారు. పరిస్థితి చేయి దాటుతుందన్న భయంతో అయతొల్లా అలీ ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంటర్నెట్, ఆన్‌లైన్, మొబైల్ సేవలను నిలిపివేసింది. ఆన్‌లైన్ సదుపాయాలు లేకపోవడంతో బ్యాంకుల్లో నగదు లావాదేవీలు నిలిచిపోయి ప్రజలు కరెన్సీ కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు రోజుల తర్వాత కొందరికి మాత్రమే అంతర్జాతీయ ఫోన్‌కాల్

(మిగతా 2వ పేజీలో)



## వీధి కుక్కల బెడదపై సుప్రీం హెచ్చరిక

కుక్క కాటుకు తప్పనిసరిగా పరిహారం చెల్లించాలన్న ధర్మాసనం

నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రాలపై భారీ జరిమానాలు

ప్రతి దాడి బాధితుడిపై జీవితాంత ప్రభావమని వ్యాఖ్య

వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారిపైనా అసహనం

## సీఎం, మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై పోస్టులు... సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు



సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి, ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకున్న పోస్టులపై దర్యాప్తు

అవమానకరమైన కంటెంట్‌పై నమోదైన 2 కేసుల విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం

హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు

సీఎం మార్ఫ్ ఫొటో, ఐఏఎస్ అధికారిణిపై ఫేక్ న్యూస్ కేసులపై దర్యాప్తునకు ఆదేశాలు

# ఇరాన్‌లో అగ్నికాండ



సౌకర్యం పునరుద్ధరించడంతో, విదేశాల్లో ఉన్న బంధువులకు తాము ఎదుర్కొంటున్న నరకయాతనను వివరించారు. టెహ్రాన్ నగరమంతా పోలీసులు భారీగా మోహరించారని, ఎక్కడ చూసినా భయానక వాతావరణమే నెలకొందని వారు తెలిపారు. నిరసనకారులపై పోలీసులు కాల్పులకు దిగడంతో ఇప్పటివరకు 2,003 మంది మరణించినట్లు అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. మృతుల్లో 1,850 మంది ఉద్యమకారులు, 135 మంది పోలీసులు ఉన్నారని తెలిపింది. ఉద్యమంలో పాల్గొనని తొమ్మిది మంది చిన్నారులు, తొమ్మిది మంది సాధారణ పౌరులు కూడా కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఘర్షణల్లో వేలాది మంది గాయపడగా, గత రెండు వారాల్లోనే 10,700 మందికిపైగా నిరసనకారులను ప్రభుత్వం అరెస్ట్ చేసింది. పరిస్థితి అదుపు తప్పుతోందన్న ఆందోళనతో ఖమేనీ ప్రభుత్వం లాఠీచార్జ్, బాష్పవాయుగోళాల ప్రయోగం, అవసరమైతే తుపాకులు వాడేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. నిరంకుశ పాలనకు ముగింపు పలికి ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ జనం మరింతగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. దుకాణాలు మూతపడటంతో పాటు సాధారణ జీవితం పూర్తిగా స్తంభించింది. ఈ క్రమంలో 26 ఏళ్ల ఉద్యమకారుడు ఇర్ఫాన్ సొల్తానీని ఉరితీయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ప్రజాగ్రహం మరింత పెరిగింది. ఖమేనీని దూషించాడన్న ఆరోపణలతో ఇర్ఫాన్‌పై దేవునిపై యుద్ధం ప్రకటించాడని కేసులు నమోదు చేసి, తక్షణమే శిక్ష అమలు చేయాలని నిర్ణయించడంపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు ఈ నిర్ణయాన్ని ఖండిస్తూ ఇరాన్‌పై ఒత్తిడి తెస్తున్నాయి. మరోవైపు ఇరాన్ పరిస్థితులపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరసనకారులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారు. "ఇరానియన్లు దేశభక్తులు. నిరసనలను మరింత ఉధృతం చేయండి. హంతకులు చేసిన దారుణాలకు వారు మూల్యం చెల్లించుకోవాల్సిందే" అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇరాన్ ప్రభుత్వంతో అన్ని స్థాయి సమావేశాలను రద్దు చేసినట్లు ప్రకటించిన ట్రంప్, త్వరలో సాయం అందిస్తామని పేర్కొనడం అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త ఉద్రిక్తతలకు దారితీస్తోంది. ఇదిలా ఉండగా, ఇరాన్‌లో ఉన్న తమ పౌరులు వెంటనే ఆ దేశాన్ని విడిచిపోవాలని అమెరికా హెచ్చరిక జారీ చేసింది.

# వీధికుక్కల బెడదపై సుప్రీం హెచ్చరిక

**కుక్క కాటుకు తప్పనిసరిగా పరిహారం చెల్లించాలన్న ధర్మాసనం**

**నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రాలపై భారీ జరిమానాలు**

**ప్రతి దాడి బాధితుడిపై జీవితాంత ప్రభావమని వ్యాఖ్య**

**వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారిపైనా అసహనం**

**ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం**



న్యూఢిల్లీ: వీధి కుక్కల బెడదను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైతే కఠిన పరిణామాలు తప్పవని సుప్రీం కోర్టు హెచ్చరించింది. కుక్క కాటుకు గురైన ప్రతి ఘటనకు సంబంధిత రాష్ట్రం తప్పనిసరిగా పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. వీధి కుక్కల దాడి వల్ల బాధితుడిపై పడే ప్రభావం జీవితాంతం ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మంగళవారం వీధి కుక్కల సమస్యపై విచారణ చేపట్టిన ధర్మాసనం, ప్రజల ప్రాణ భద్రతే తమకు ప్రధానమని స్పష్టం చేసింది. కుక్కల దాడుల్లో చిన్నారులు, వృద్ధులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొంది. ఇలాంటి పరిస్థితిని ఇకపై సహించబోమని, కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు ఆదేశించింది. వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వ్యక్తులు, సంస్థల పట్ల కూడా ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "ఒక సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే, ఆ ప్రాణ నష్టానికి ఆ సంస్థ బాధ్యత వహించాల్సిన అవసరం లేదా?" అని ధర్మాసనం ప్రశ్నించింది. కేవలం భావోద్వేగాల పేరుతో ప్రజల భద్రతను పక్కన పెట్టడం తగదని స్పష్టం చేసింది. "మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం. కుక్కల పట్ల మాత్రమే కాదు, మనుషుల ప్రాణాల పట్ల కూడా మేం సమానంగా ఆందోళన చెందుతున్నాం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల దాడులు, కుక్క కాట్ల ఘటనలు కొనసాగితే ప్రతి కాటుకు, ప్రతి మరణానికి గానూ తాము నిర్దేశించే భారీ పరిహారాన్ని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ప్రజల ప్రాణ రక్షణకు రాష్ట్రాలు బాధ్యతగా వ్యవహరించాలని, అవసరమైన విధానాలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించింది.

## తెలంగాణలో 9 జిల్లాల్లో రైస్ మిల్లులపై దాడులు

**నిఘా ఆధారంగా దాడులు చేశామన్న విజిలెన్స్ డీజీ శిఖా గోయల్**

హైదరాబాద్: తెలంగాణలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (వీ&ఈ) అధికారులు కొరడా ఝుళిపించారు. 9 జిల్లాల్లోని 19 రైస్ మిల్లులపై ఏకకాలంలో జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రూ.60 కోట్లకు పైగా విలువైన ధాన్యం దారి మళ్లినట్లు గుర్తించారు. ఈ అక్రమాలకు సంబంధించి 14 మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒక మిల్లును మూసివేశారు. ప్రభుత్వం రైతుల నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చేందుకు (కస్టమ్ మిల్లింగ్ రైస్ – సీఎంఆర్) రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. ఈ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తుంది. అయితే, జనవరి 12న మహబూబాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, నల్గొండ, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మిల్లులపై దాడులు జరిగాయి. ఈ తనిఖీల్లో 14 మిల్లుల్లో అక్రమాలు జరిగినట్లు తేలింది. మొత్తం 1.90 లక్షల క్వింటాళ్ల ధాన్యం, 1.72 లక్షల బస్తాలు మాయమైనట్లు అధికారులు నిర్ధారించారు. ప్రధానంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో రూ.19.73 కోట్లు, సూర్యాపేటలో రూ.19.32 కోట్లు, నారాయణపేటలో రూ.15.91 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినట్లు తేలింది. అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నష్టాన్ని రాబట్టాలని, వారి లైసెన్సులను రద్దు చేసి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని పౌరసరఫరాల శాఖకు సిఫార్సు చేశారు. తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, పూసాల గ్రామంలోని జానకీరామ ఇండస్ట్రీస్‌ను మూసివేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని ఏమాత్రం సహించబోమని విజిలెన్స్ డీజీ శిఖా గోయల్ స్పష్టం చేశారు. "నిఘా వర్గాల సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించి భారీ మోసాన్ని బయటపెట్టాం. మరో ఐదు మిల్లులకు రికార్డుల నిర్వహణలో లోపాలపై నోటీసులు జారీ చేశాం" అని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. అయితే, ఇలాంటి అక్రమాలు ప్రభుత్వ లక్ష్యాలకు గండికొడుతున్నాయి. భవిష్యత్తులోనూ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా అక్రమాలను గుర్తిస్తే టోల్ ఫ్రీ నంబర్ 14432కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి, ఐఏఎస్ అధికారిణిని**

## లక్ష్యంగా చేసుకున్న పోస్టులపై దర్యాప్తు

**అవమానకరమైన కంటెంట్‌పై నమోదైన 2 కేసుల విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం**

**హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు**

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఓ మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అవమానకరమైన, అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ చేసిన రెండు కేసుల దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసుల లోతైన విచారణ కోసం డీజీపీ శివధర్ రెడ్డి 8 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు. వివరాల్లోకి వెళితే, సీఎం రేవంత్ రెడ్డి ఫొటోను మార్ఫింగ్ చేసి 'తెలంగాణ పబ్లిక్ టీవీ' అనే వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసినందుకు కావలి వెంకటేశ్‌పై నారాయణపేట జిల్లాలో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గుళ్ల నరసింహ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. మరోవైపు, ఓ మంత్రికి, మహిళా ఐఏఎస్ అధికారిణికి సంబంధించి తప్పుడు వార్తలు ప్రసారం చేశారంటూ ఎన్టీవీ, టీ న్యూస్ చానళ్లతో పాటు పలు యూట్యూబ్ చానెళ్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఫిర్యాదు చేశారు. ఓ మహిళా ఐఏఎస్ అధికారిణికి, రాజకీయ నేతకు సంబంధం అంటగడుతూ, ఆమెకు 'కంఫర్ట్ పోస్టింగ్‌లు' ఇచ్చారని నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సివిల్ సర్వీసెస్ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నమని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కోల్పోయిన తర్వాత జీవితంపై ఆసక్తి లేదని, ఇలాంటి వ్యక్తిత్వ హననం చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ రెండు కీలక కేసుల దర్యాప్తును సిట్ వేగవంతం చేయనుంది.

# ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ సరికొత్త చరిత్ర



**ఖరీఫ్‌లో 70.82 లక్షల టన్నుల కొనుగోళ్లు పూర్తి**

**దేశంలో ఏ రాష్ట్రం సాధించని రికార్డు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హైదరాబాద్: సంక్రాంతి పండగ వేళ తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో చారిత్రక మైలురాయిని దాటిందని పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ (2025–26)లో రాష్ట్రవ్యాప్తంగా 70.82 లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోళ్లు జరిగాయని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వెల్లడించారు. ఇంతకుముందు 2020–21లో నమోదైన 70.2 లక్షల టన్నుల రికార్డును అధిగమిస్తూ తెలంగాణ సరికొత్త రికార్డును సృష్టించిందని మంత్రి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత భారీ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టలేదని స్పష్టం చేశారు. ఈ కొనుగోళ్ల ద్వారా 13.97 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందారని వివరించారు. రైతులకు కనీస మద్దతు ధర కింద మొత్తం రూ.16,606 కోట్లు చెల్లించామని, అదనంగా బోనస్ రూపంలో రూ.1,425 కోట్లు అందించామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నదానికి ఈ గణాంకాలే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయం, అలాగే రైతాంగం సంపూర్ణ సహకారం ఈ రికార్డు సాధనకు కీలకంగా నిలిచిందని మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల నాయకత్వంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాలు స్పష్టమైన ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. రికార్డు స్థాయిలో దిగుబడులు వచ్చిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం ఒక సవాల్‌గా స్వీకరించిందని ఉత్తమ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 8,448 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వేగవంతంగా కొనుగోళ్లు పూర్తి చేయడం ద్వారా తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో నంబర్‌వన్‌గా నిలుస్తాం



హైదరాబాద్: రాబోయే పురపాలక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, నంబర్‌వన్ పార్టీగా నిలిచి తన సత్తాను చాటుతుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల ఇష్టాగోష్ఠిలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అవసరం లేదని, ఒంటరిగానే బరిలో దిగేందుకు పార్టీ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. పొత్తుల కోసం ఇప్పటివరకు ఎవరూ తమను సంప్రదించలేదని స్పష్టం చేశారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇస్తామని, పార్టీ కోసం కష్టపడిన నిబద్ధత గల కార్యకర్తలకే అధిక ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా ఎదుగుదలను చూసి ఓర్వలేక కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి నేతలు అర్థంలేని విమర్శలు చేస్తున్నారని రామచందర్‌రావు ఆరోపించారు. రాజకీయ పార్టీ అయిన జనసేన రాష్ట్రంలో పోటీ చేస్తే తప్పేముందని ప్రశ్నించారు. పాలమూరు––రంగారెడ్డి ప్రాజెక్టును గతంలో కేసీఆర్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సెంటిమెంట్‌కు వాడుకుంటున్నాయని విమర్శించారు. జిల్లాల పునర్విభజన అంశంపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. 'సంచార్ సాథీ' యాప్‌ను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని గుర్తుచేశారు. అదే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి బ్యాంకు ఖాతాల నుంచి నేరుగా డబ్బులు డెబిట్ చేయాలంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం తప్పేనని, అయితే ఆ వీడియోలను బహిర్గతం చేయడం సరికాదని రామచందర్‌రావు అభిప్రాయపడ్డారు. అలాంటి చర్యల వల్ల కొందరు అవమానానికి గురై తీవ్ర మనస్తాపానికి లోనవుతున్నారని, ఇలాంటి ఘటనలు ఆత్మహత్యలకు కూడా దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వ్యక్తిగత గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.

## సాహిత్య లోకానికి తీరని లోటు

**ప్రముఖ కవయిత్రి రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ కన్నుమూత**



నారాయణగూడ : ప్రముఖ కవయిత్రి, చిత్రకారిణి, రచయిత్రి రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ (96) మంగళవారం హైదరాబాద్‌లోని గోషామహల్ ప్రాంతం జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్‌లో తుదిశ్వాస విడిచారు. ఆమె దివంగత మహాకవి గుంటూరు శేషేంద్రశర్మ భార్యగా సాహిత్య వర్గాల్లో విశేష గుర్తింపు పొందారు. ఇందిరాదేవి కవిత్వం, చిత్రకళ, రచనలతో బహుముఖ ప్రతిభను చాటుకున్నారు. అల్లా ఇక్బాల్, గాలిబ్, అరబిందో వంటి మహానుభావుల రచనల నుంచి ప్రేరణ పొంది సాహిత్య రంగంలోకి అడుగుపెట్టారు. యుక్తవయసు నుంచే ఫొటోగ్రఫీపై ప్రత్యేక ఆసక్తి చూపుతూ అరుదైన ఫొటోల సేకరణను ప్రారంభించారు. 1964లో ఆమె తొలి కవితా సంపుటి 'ది అపోసల్' ప్రచురితమై సాహిత్య వర్గాల్లో విశేష ఆదరణ పొందింది. ఆ తర్వాత 1965, 1966 సంవత్సరాల్లో ఆమె రచనలు పుస్తక రూపంలో వెలువడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీకి తొలి అధ్యక్షురాలిగా, ఉర్దూ అకాడమీ ఛైర్‌పర్సన్‌గా ఆమె సేవలందించారు. 1973లో వరల్డ్ పోయెట్రీ సొసైటీ ఇంటర్‌కాంటినెంటల్ అధ్యక్షుడు కృష్ణ శ్రీనివాస్ ఆమెను సాహిత్య రంగంలో నోబెల్ బహుమతికి నామినేట్ చేయడం విశేషం. ఈ గౌరవం అందుకున్న తొలి భారతీయ మహిళగా ఇందిరాదేవి చరిత్రలో నిలిచారు. ఆమె మరణంతో తెలుగు సహా భారతీయ సాహిత్య ప్రపంచం ఓ గొప్ప కవయిత్రిని కోల్పోయిందని సాహిత్యవేత్తలు నివాళులర్పిస్తున్నారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు..

## తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఈసీ



హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు, 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా, కొత్తగూడెంలో అత్యల్పంగా 1,34,774 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా, అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా రిజర్వేషన్లు ఖరారైన తర్వాత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలక శాఖ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## ప్రాజెక్టుల భూసేకరణకు వేగం పెంచాలి

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరావాస డిజైన్లను త్వరితగతిన పూర్తి చేసి కేంద్ర జల సంఘానికి పంపించి ఆమోదం పొందాలని సీఎం ఆదేశించారు. ఈ అంశంలో ఎలాంటి నిర్లక్ష్యం తట్టుకోబోమని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ ప్రక్రియ ఏ స్థాయిలో ఉందో సమగ్రంగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరం, ఎంత మేరకు సేకరణ పూర్తయ్యింది, ఎక్కడ సమస్యలు ఉన్నాయో స్పష్టమైన వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు. ప్రాజెక్టుల పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నా భూసేకరణ ఆలస్యం వల్ల నీరు అందించలేని పరిస్థితి రాకూడదని సీఎం హెచ్చరించారు. రైతులకు నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# సర్వే నంబరు 44లో నివాసితులకు హైడ్రా భరోసా

## నివాసితులు ఆందోళన చెందవద్దన్న హైడ్రా




హైదరాబాద్, నవతరం: రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మక్తా మహబూబ్‌పేట విలేజ్‌లోని సర్వే నంబరు 44లో నివాసితులకు హైడ్రా భరోసా ఇచ్చింది. ఇప్పటికే నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి హైడ్రా రాదని స్పష్టం చేసింది. తప్పుడు పత్రాలు సృష్టించి వాణిజ్య సముదాయాలు నిర్మించిన ఆక్రమణదారుల పట్ల కఠినంగా ఉంటామని హైడ్రా తెలిపింది. సర్వే నంబరు 44లో మొత్తం విస్తీర్ణం 260.01 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. సేత్వార్ గ్రామ రికార్డుల ప్రకారం మొత్తం విస్తీర్ణం ప్రభుత్వ స్థలంగా గుర్తించడమైంది. ఈ సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే చాలావరకు ఇళ్ల నిర్మాణం జరిగింది. ఆ ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లడం లేదని మరోసారి స్పష్టం చేసింది. ఇక్కడ తప్పుడు పత్రాలను సృష్టించి ఎకరాలకొద్దీ ఆక్రమణలకు పాల్పడిన వారు నివాసితులను తప్పుదోవ పట్టిస్తున్నారనే సమాచారం హైడ్రా వద్ద ఉంది. వారి స్థలాలు, వాణిజ్య సముదాయాలను కాపాడుకునేందుకు నివాసితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని హైడ్రా హెచ్చరించింది. ఆక్రమణలను ఆపడం కోసమే ఇక్కడ ఫెన్సింగ్ వేస్తున్నామని హైడ్రా స్పష్టం చేసింది.

**నివాసాల జోలికి హైడ్రా వెళ్లదు..**

2024 జులైలో హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హైడ్రా ఏర్పాటుకు ముందు నిర్మించిన ఇళ్లను తొలగించరాదని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని.. ఇదే నిబంధన అన్ని ప్రాంతాలకు వర్తిస్తుందని హైడ్రా స్పష్టం చేసింది. ఇక్కడ తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ జరగడాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. ఇప్పటికే అక్కడ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన సబ్ రిజిస్ట్రార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ క్రమంలోనే సర్వే నంబరు 44లో మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు బీకే ఎన్‌క్లేవ్ చెరువు పక్కన ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇదివరకే కాపాడి హైడ్రా ఫెన్సింగ్ వేసింది. తాజాగా శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు సర్వే నంబరు 44లోని 15 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేసింది. అక్కడ ఆక్రమణలకు పాల్పడిన



దుకాణదారులు, షోరూంలను అద్దెలకు ఇచ్చిన బడాబాబులు ప్రతి నెలా రూ. లక్షలు అద్దెలు వసూలు చేస్తున్నసంగతి తెలిసిందే. ఆక్రమణలకు పాల్పడి.. అనుమతులు లేని కట్టడాలనే హైడ్రా తొలగించింది. వారి ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను, వ్యాపారాలను కాపాడుకోడానికి అక్కడి నివాసితులలో లేని పోని భయాలను సృష్టించి పావులుగా వాడుకుంటున్నారు. ఈ విషయాన్ని అక్కడి నివాసితులు గ్రహించాలని హైడ్రా కోరింది.





# ఎన్నికల హామీలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

కుత్బుల్లాపూర్, నవతరం: 279 రోడమేస్త్రి నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ (బి), నియర్ సాయి బాబా టెంపుల్ గల బస్తీలో గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు గ్రీటింగ్స్ అందజేశారు 279 రోడమేస్త్రినగర్ డివిజన్ యువజన నాయకులు గుమస్తా మధుసూదన్. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి అన్న పథకాలు అమలు చేస్తున్నారు మొదటిగా గృహజ్యోతి పథకం అక్కాచెల్లెళ్లకు అమ్మలకు ఉచితంగా బస్సు, సన్న బియ్యం, గ్యాస్ సబ్సిడీ అమలు చేయడం జరుగుతుంది. విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గ్రీటింగ్స్ ను గృహజ్యోతి లబ్ధిదారులకు కుత్బుల్లాపూర్ మొట్టమొదటి ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్న ఆదేశాల మెరుకు శ్రీరామ్ నగర్ బి బస్తిల్లో ఇంటిఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురుంచి వివరించడం జరిగింది. బస్తీ మాజీ అధ్యక్షులు రఘురెడీ, నరసింహ, శంకర్, బంటీ., సాయి మరియు ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

## ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్



హైదరాబాద్, నవతరం: హైదరాబాద్‌లో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా, బాగ్ అంబర్‌పేట్ ప్రాంతంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, మరో ముగ్గురు పంచాయతీరాజ్ అధికారులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సర్వే రిపోర్టు కోసం రూ.1.50 లక్షలు డిమాండ్ చేసిన కిరణ్ కుమార్, మొదటి విడతగా రూ.50 వేలు తీసుకుంటుండగా పట్టుబడ్డారు. వారి నుంచి నగదు స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ చేపట్టారు.

# భోగభాగ్యాలు కలగాలి

### పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్( బాబా)



నవతరం, పలాస : భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ప్రముఖ న్యా యవాది, పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీ నర్ దువ్వాడ శ్రీధర్ ( బాబా) కోరారు. ఈ ఏడాది పాడి, పంటలు బాగా ఉండి రైతులు సుఖసం తోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రతి ఇంట బాగుభాగ్యాలు కలగాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన అభిలాషించారు.

# టెక్కలి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.గురునాథ్‌యాదవ్



నవతరం, టెక్కలి : నియోజకవర్గ ప్రజలకు వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అఖిల భారత యాదవ మహాసభ ( అహీర్) రాష్ట్ర అధ్యక్షులు గద్దిబోయిన గురునాథ్ యాదవ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ భోగ భాగ్యాలతో సుఖ సంతోషాలను అందించాలని, ప్రతి ఇంట సిరిసంపదలు వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే సంక్రాంతి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు.ప్రతి ఇంట భోగభాగ్యాలు కలగాలని,పాడిపంటలు అభివృద్ధి చెందాలని, అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా, ఆనందంగా విరజిల్లాలని ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ కుటుంబ సమేతంగా ఆనందోత్సవాలతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

### :::మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



సూర్యాపేట, జనవరి 13,నవతరం: మకం రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండి సుఖశాంతులతో జీవించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండగలను జరుపుకోవాలన్నారు. ప్రధానంగా ఈ పండగ సందర్భంగా బోగిమంటలు, పతంగులు ఎగురవేసే ప్రతి ఒకరు జాగ్రత్తలు, నిబంధనలు పాటించాలని సూచించారు.

# ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి జరుపుకోవాలి

### వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు



నవతరం పలాస: తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పురస్కరించుకొని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు పలాస నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలను అద్దం పట్టే సంక్రాంతి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని, పాడిపంటలు అభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా భోగి, సంక్రాంతి, కనుమ పండగలను బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.


ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్

Plot No. 174 to 176, phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051. 9391221697

చదువుకునే పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం

బి. యన్. రెడ్డి నగర్ ఫేజ్ - 1 ఐకాం ఎదురుగా చర్లపల్లిలో 1996 సం॥లో "ద హోంఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్" అనే విద్యార్థుల వసతి గృహము స్థాపించబడినది. ఈ సంస్థ నగరంలోని దాతల సహకారంతో నడుపబడుచున్నది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే బాగా చదువగలిగి ఉండి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేసేవారిని కూలీలుగా కార్మికులుగా మారకుండా సమాజానికి పనికివచ్చే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని. గ్రామీణ పేద విద్యార్థులకు హైదరాబాద్ నగరంలో ఉండి చదువగలిగే ఆర్థిక స్తోమత లేనివారికి వసతి, భోజనం, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు. బస్‌పాస్ మరియు పరీక్షఫీజులు కూడా చెల్లించి వారి భావి జీవితము అత్యున్నతంగా ఉండేలా తీర్చిదిద్దాలని మా ఆశయం.

ఇందులో అడ్మిషన్ పొందగలిగే విద్యార్థులకు కులము. మతము పట్టింపులు ఏమీ ఉండవు. ఇందులో చదువుకోదలచిన విద్యార్థులకు నగరంలో ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొంది ఉండవలెను మంచి మార్కులు వచ్చిన అనాథ విద్యార్థులకు తల్లి లేదా తండ్రి లేనివారికి గ్రామీణ పేద విద్యార్థులకు మేనేజ్‌మెంట్ తరవున కళాశాల యాజమాన్యంతో సంప్రదించి వీలైతే ఏదైనా మంచి కళాశాలలో ఫ్రీ అడ్మిషన్ ఇప్పించుటకు మా వంతు కృషి చేయగలము.

ఈ సంస్థ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇందులో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరి మన్ననల్ని పొందుచున్నారు సుమారు 400 మంది గత 29 సం॥లలో ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు

ఇందులో అడ్మిషన్ కోరకై విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి (ఇంటర్ 1. 2. ఏదైనా డిగ్రీ ఫస్ట్ ఇయర్‌వారు) దరఖాస్తుకు అర్హులు గ్రామీణ అనాథ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది తల్లి లేదా తండ్రి లేని నిరుపేద విద్యార్థులు. పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. విద్యార్థులు తమ మార్కులకు సంబంధించిన మెమో. అదే విధంగా బోనోఫైడ్ సర్టిఫికేట్స్ (ప్రస్తుతం చదువుతున్న కళాశాలకు సంబంధించినది). తల్లిదండ్రులు లేనిచో మరణ ధృవీకరణ పత్రము ఆదాయం సర్టిఫికేట్ (ఎం.ఆర్.ఓ. గారిచే ధృవీకరించబడినది అయి ఉండాలి). అన్ని సర్టిఫికేట్స్ యొక్కజిరాక్స్ కాపీలను మరియు రెండు పాస్‌పోర్టుసైజు ఫోటోలను పోంత చిరునామా కలిగిన స్టాంపులు అంటించి కవరును పోస్టు ద్వారాగాని. ఇమెయిల్ ద్వారాగాని. వాట్సప్ (9391221697) ద్వారాగాని. స్వయంగా గాని పైన ఉన్న చిరునామాకు వెంటనే పంపించగలరు. పూర్తి వివరాలకుపైన నెంబర్లకు సంప్రదించగలరు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

అడ్రస్ కొరకు SCAN చేయండి

మనవి : కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు చదువుకునే పదవతరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ప్రోత్సహించి మా హోం కు పంపించగలరు.

గమనిక: ఈ వసతి కేవలం బాలురుకు మాత్రమే

Bittu Digitals Aler - 8919441120



ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్ | THE HOME FOR ORPHAN STUDENTS

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.



పదవ తరగతి పై బడిన చదువుతున్న ఇంటర్మీడియట్/ఐ.టి.ఐ/ పాలిటెక్నిక్/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ పారా మెడికల్ కోర్సులు/ పి.జి కోర్సులు.

A golden Opportunity for Orphaned and underprivileged students studying Intermediate, ITI, Polytechnic, Degree, Engineering, Paramedical, or PG Courses after completing 10th class.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనాథ/ పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం.

Students Studying in Government or Private Colleges in Hyderabad are Eligible.

మానవత్వం సహృదయం గల దాతల హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్న సంస్థ. గత 30 సం॥లలో సుమారు 400 మంది విద్యార్థులు ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు.

With the support of kind-hearted and humanitarian donors, an organization is being run since last 30years about 400plus students studied and well setteled down happily in life.

బాలురకు మాత్రమే

ఉచిత వసతి, భోజనం, బస్‌పాస్, సౌకర్యాలతో

SCAN HERE For ADDRESS

ONLY FOR BOYS

Free Accommodation
Free Meals
Free Bus Pass
Other Essential Facilities.

అడ్మిషన్ల కొరకు పైన పేర్కొన్న అడ్రస్ లో సంప్రదించగలరు.

For Addmissions Please Contact the Address Mentioned Above

Cell: 9391221697

# ప్రజలపై మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలి

### రుద్రారం మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్











పటాన్చెరు, నవతరం: మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించి ఆ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కూర్మ వెంకన్న, సుధీర్ రెడ్డి, ప్రభు, వంశీ కృష్ణ, ప్రశాంత్,గణేష్, చంటి, మహేష్, కార్తీక్, అశోక్, మహేష్, ప్రవీణ్, గ్రామ పెద్దలు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వగురు స్వామి వివేకానందదేశ ప్రతిష్టను

# విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు

### ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

### చిట్కుల్ లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు






హైదరాబాద్, నవతరం: దేశ జాతిని జాగృతం చేస్తూ, నేటి యువతే దేశ భవిష్యత్తుకు పునాది అని యువతలో స్ఫూర్తి నింపుతూ మన దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తంగా ఇనుమడించేలా చేసిన విశ్వగురువు స్వామి వివేకానంద అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చిట్కుల్ ఎన్.ఎం.ఆర్ క్యాంపు కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రామకృష్ణ పరమహంసకు ప్రియ శిష్యుడైన వివేకానంద దేశంలో హిందూ మతం పునరుజ్జీవనంలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. పాశ్చాత్య ప్రపంచానికి భారతీయ వేదాంతం, ఆధ్యాత్మికత, యోగా, తత్వాలను పరిచయం చేయడంలో కీలకపాత్ర పోషించి మన దేశ గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని కొనియాడారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న విశ్వాసాన్ని బలంగా నమ్మి ఆత్మవిశ్వాసం, ధైర్యం, కార్యదక్షత కలిగిన పౌరులుగా తయారు చేశారన్నారు. నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం ఎంత ముఖ్యమో ఆయన ఆనాడే గుర్తించి యువతకి బోధనలు చేశారని అన్నారు, ఆ మహనీయుడి జన్మదినాన్ని దేశ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఆయన స్ఫూర్తితో యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకుని, క్రమశిక్షణతో, నిబద్ధతతో ముందుకు సాగితే విజయం తథ్యమని అభివర్ణించారు. ఆ మహనీయుడు అందించిన సందేశం నుంచి యువత స్ఫూర్తి పొంది తమ భవిష్యత్తుని బంగారుమయం చేసుకొవడంతో పాటు దేశ అభివృద్ధికి చేయూతనందించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### సంస్కృతి, సంప్రదాయాలు, మమకారానికి ప్రతీక సంక్రాంతి

### ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుము పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్ష

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిర్రా రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి, నవతరం: సంక్రాంతి పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి నిదర్శనం అన్నారు. సొంత గ్రామాలపై మమకారానికి సంక్రాంతి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాలు, పంటల పచ్చదనంతో సంక్రాంతి శోభను సంతరించుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుము పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సంతోషం వెల్లు విరవాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నాను అన్నారు. తెలుగుదనాన్ని ప్రపంచానికి చాటే ఈ పండుగ ప్రతి ఇంట్లో ఆనందం నింపాలని ఆకాంక్షించారు. సంప్రదాయ విలువలు కాపాడుతూ... ప్రజలంతా ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ కోరారు.

# ఆయుర్వేద కళాశాల ఆస్పత్రిలో ఉచితమందులు ఇవ్వాలి



తెలంగాణ హైదరాబాద్ ఎర్రగడ్డలోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఆస్పత్రికి వచ్చే రోగులకు కనీస ఊరడింపు కలగడంలేదు. ఆయుష్ శాఖ క్రింద నడుస్తున్న ఈ కళాశాల ఆస్పత్రి లో ఉచిత మందుల సరఫరా సరిగ్గా జరగడంలేదు.ఎప్పుడు వచ్చినా మందులు లేవని చెబుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు.మందులునిరంతరంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఐనడుస్తున్న ఈ ఆస్పత్రిలో మందులు లేవని ఉద్యోగులు పదేపదే చెబుతున్నారు. ఈ ఆస్పత్రికి వచ్చే రోగుల్లో అత్యధికులు బీదవారే కావడం గమనార్హం.అలాంటి వారికి మందులు లేవని ఉత్త చేతులు చూపడం శోచనీయం. ఆస్పత్రిలో అడుగు పెట్టిన వృద్ధులను రెండు మూడు చోట్ల నమోదు పేరుతో తిప్పడం శోచనీయం.వృద్ధులకు వోపీ ప్రత్యేకం అని బోర్డు ఉందిగానీ అక్కడ వారిని పట్టించుకునే వారు లేరు. ఉద్యోగులు చాలా మంది ఉన్నారుగానీ సేవలు మాత్రం శూన్యం.ఏవన్నా ఉంటే విద్యార్ధులు చేస్తున్నారు. డాక్టర్ వద్ద విద్యార్థులు పనిచేస్తే నేర్చుకుంటున్నారని భావించవచ్చు. కాని ఉద్యోగులు వారితో రోగుల నమోదు కూడా చేయిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో ఆయుర్వేద క్లినిక్ లు నడిచేవి.మన భారతీయ వైద్యమయిన ఆయుర్వేదాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం ఈ క్లినిక్ లు అప్పట్లో తెరిచారు.ఇటీవల కాలంలో వీటి ప్రాముఖ్యత తగ్గింది.రాష్ట్రం విడిపోయిన తరువాత రెండు రాష్ట్రాల్లో ఆయుర్వేద కళాశాల అస్పత్రులు బాగా పనిచేస్తున్నాయి. రోగులు ఎక్కువమంది వస్తున్నారు. విజయవాడ కళాశాల ఆస్పత్రిలో రోగులకు మందులు ఉచితంగా ఇస్తున్నారు.అప్పుల్లో ఉన్న రాష్ట్రమే ఉచిత మందులు సరఫరా చేస్తుంటే తెలంగాణ వంటి ధనిక రాష్ట్రం ఆయుర్వేద ఆస్పత్రిలో మందులు లేవనడం శోచనీయం.హైదరాబాద్ ఆయుర్వేద కళాశాల పురాతనమైనది.ఇక్కడి వైద్యులు అనుభవం ఉన్నవారు.ఇలాంటి ఆస్పత్రికి వచ్చే రోగులను ఆకర్షించే విధంగా మందుల ఉచితపంపిణి కొనసాగిస్తే ఆయుర్వేదానికి మరింత ప్రాచుర్యం వస్తుంది. మన భారతీయ వైద్యాని బతికించేందుకు ఉచిత మందుల పంపిణీ తప్పనిసరి. ఈ అంశాన్ని గ్రహించి ఆస్పత్రి వైద్యులు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలి.అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి రోగులకు ఉచిత మందులు పంపిణీ చేయాలి.అప్పుడప్పుడు మందులు రావడం ఆలస్యం అయితే పరవాలేదు. కాని నవంబరులో వస్తే లేవన్నారు.మళ్లీ జనవరిలో వస్తే కూడా ఇంకా రాలేదన్నారని అక్కడి రోగి ఒకరు వాపోయారు.ప్రైవేట్ మందుల షాపుల వారు లాభపడుతున్నారు తప్ప రోగులకు ఖర్చు మిగులుతున్నదన్నారు.హైదరాబాద్ లో ఇక్కడికి వ్యయ ప్రయాసలకు ఒనర్చి రోగులు వస్తున్నారు. ఉచితంగా మందులు ఇస్తారనే కారణం కూడా ఉంది.ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఈ వైద్యం పై నమ్మకం పోయి ఆస్పత్రి నామమాత్రంగా మారే అవకాశం ఉంది.కళాశాల నిర్వహణకు కోట్లరూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం కేవలం మందుల విషయంలో మీన మేషాలు లెక్కించడం భావ్యం కాదు.వెంటనే మందులకు బడ్జెట్ కేటాయింపు చేయాలి.అలాగే మందులు చేతులు మారకుండా జాగర్తలు పాటించి రోగులకు అందేలా చర్యలు తీసుకోవాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు.

**యం.వి.రామారావు**

**నవతరం: తెలంగాణ**




## చైనా మాంజా తగిలి ఏఎస్ఐ మెడకు తీవ్రగాయం!

హైదరాబాద్, జనవరి 13, నవతరం: హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్న నిషేధిత చైనా మాంజా వాడకం ఏమాత్రం తగ్గడం లేదు సంక్రాంతి పండగ నేపథ్యంలో వరస మాంజ ప్రమాదాలు వాహన దారులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మంగళవారం ఉదయం ఉప్పల్ లో చైనా మాంజా తగిలి ఏఎస్ఐ మెడకు తీవ్ర గాయం అయింది దీంతో అతనిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలో నిషేధిత చైనా మాంజా మరోసారి ప్రాణాపాయాన్ని సృష్టించింది. సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగరేసేందుకు వాడే ఈ ప్రమాదకరమైన దారం.. విధి నిర్వహణకు వెళ్తున్న ఒక పోలీస్ అధికారి ప్రాణాల మీదికి తెచ్చింది. నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు.. చైనా మాంజా కారణంగా గొంతు కోసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ నాగరాజు ప్రస్తుతం నాంపల్లిలో జరుగుతున్న నుమాయిష్ బందోబస్తు విధుల్లో ఉన్నారు. మంగళవారం ఉదయం ఆయన ఉప్పల్‌లోని తన నివాసం నుండి విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరా రు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌత్ స్వరూప్ నగర్ వద్దకు చేరుకోగానే.. గాలిలో వేలాడుతున్న చైనా మాంజా ఆయన గొంతుకు అకస్మాత్తుగా చుట్టుకుంది. వాహనం వేగంగా ఉండటం తో మాంజా గొంతులోకి బలంగా చొచ్చుకెళ్లింది. దీంతో ఆయన గొంతుకు తీవ్ర గాయమై రక్తస్రావం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు, తోటి పోలీసులు ఆయనను ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యు లు చికిత్స అందిస్తున్నారు. అదృష్టవశాత్తూ ప్రాణాపాయం తప్పిందని.. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు.

## చిరస్మరణీయులు

# హరిపాదంతో తనపదాన్ని ముడిపెట్టిన అన్నమాచార్య

**"అదివో అల్లదివో శ్రీహరి వాసం**
**పదివేల శేషుల పడగలమయం**
**అదె వెంకటాచల మఖిలోన్నతము**
**అదివో బ్రహ్మాదుల కపురూపం**
**అదివో నిత్యనివాస మఖిలమునులకు**
**అదె చూడుడదే మ్రొక్కుడానందమయం**
**చెంగట నల్లదివో శేషాచలం**
**నింగి నున్న దేవతల నిజవాసం**
**ముంగిట నల్లదివో మూలనున్న ధనం**
**బంగారు శిఖరాల బహుబ్రహ్మమయం"**



భక్తులు కలియుగ వైకుంఠంగా భావించే తిరుమల వెంకటేశ్వరుడిని వర్ణిస్తూ తొలి పదకవితా పితాహుడు,సంకీర్తనా చార్యుడు తాళ్లపాక అన్నమాచార్యుడు రాసిన పాట. ఆయన కీర్తనలు సంగీత సాహిత్య సమ్మిళితంగా మనోహరంగా ఉంటాయి.ఆయన నోటి వెంట వచ్చే శృంగార కీర్తనలు బంగారాన్ని మరిపిస్తాయని భక్తులు భావిస్తారు. గోవిందుడిని సన్నిధిలో కీర్తిస్తూ 500ఏళ్లుగా పాడే కీర్తనలు ఆయన రాసిన పాటలే. ఆయన విష్ణు భక్తుడు. ఆయన రాసిన "వినరో భాగ్యం విష్ణుకథ" పాట ప్రసిద్ధమైనది.

అలాగే 'నారాయణా నమో నమో భవ నారద సన్నుత నమోనమో',కొండల్లో నెలకొన్న కోనేరు రాయుడు',తిరుమల కొండ',వంటి ఆణిముత్యాలు అన్నమాచార్యుడు వ్రాసినవే.తిరుమలేశునిపై "పిడికిట తలంబ్రాలు పెళ్లికూతురు" వంటి శృంగార పాటలు కూడా రచించారు. అంతేకాక తెలుగుసంస్కృతిలోభాగమైన "గొబ్బిళు ,,తుమ్మెద,శృంగార,అధ్యాత్మిక కీర్తనలు అన్నమయ్య జాతికి ఇచ్చిన మణులు.జానపదుల నోట్లో అవి ఎల్లప్పుడూ నిలిచిఉంటాయి. 'చందమామరావో ..జాబిల్లిరావో' అని ప్రతి తల్లి తన బిడ్డలకు అన్నం పెట్టేటప్పుడు మారాం చేస్తే పాడుతూ చందమామను చూపిస్తుంది. ఎందరో తల్లులు తమ బిడ్డలకు బువ్వ తినిపించేటప్పుడు పాడే పాట ఇది. ఈ పాట వ్రాసింది

తొలివాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యుడు. బిడ్డను నిద్రపుచ్చేటప్పుడు తల్లిపాడే లాలిపాట 'జో అచ్యుతానంద జోజో ముకుందా',ముద్దుగారే యశోద కొడుకు'వంటి పాటలు అన్నమయ్య నోటి నుంచి జాలువారినవే.

ఆయన వ్రాసిన 32వేల కీర్తనలలో కేవలం 12వేలు మాత్రమే లభ్యమవుతున్నాయి. వాటిని ఆయన వారసులు తామ్రరేకులపై చెక్కారు. ప్రస్తుతం అవి తిరుమల శ్రీవారిభాండాగారంలో భద్రపరిచారు.

అన్నమయ్య కీర్తనలను సాధారణ వాక్యాల్లో గేయాలుగా మలచారు. పదకవితాశైలికి, దక్షిణాదిభజన సంప్ర

దాయానికి ఆయన ఆద్యుడు.ఆయన తర్వాత సంకీర్తనాకారులు త్యాగయ్య,క్షేత్రయ్య,రామదాసులకు అన్నమయ్య మార్గదర్శకుడు. తిరుమలలో ఆళ్వార్ ప్రబంధాలు అధ్యయనం చేసినా బ్రహ్మజ్ఞానం సాధించలేకపోయాననే బాధపడేవారు. భక్తుడైన అన్నమయ్యకు గోవిందుడుకలలో కనిపించి గురుముఖతా

జ్ఞానం పొందమని సూచనలతో అహోబిలం ఆదివన్ శఠగోప ముని శిష్యరికం చేశారు. దాంతో ఆయనకు ఆత్మజ్ఞానం సిద్ధించింది.

వెంకటరమణుడితోపాటు నరసింహస్వామిని కూడా తన అక్షరార్చనతో అన్నమయ్య కొలిచాడు.ఆంజనేయుణ్ణి, రామానుజాచార్యులనూ

కీర్తించాడు. భగవద్గీతను సులువైన పదాలతో మనోహరంగా మలచి గానంచేసారు.95సంవత్సరాల నిండు జీవితం గడిపిన అన్నమయ్య తన చివరి క్షణం వరకూ పరంధాముని కీర్తించారు. ఉగ్గుపాలతో ఉదాత్తభావాలు వంట పట్టించుకున్న అన్నమయ్య హరిపాదానికి తనపదానికి ముడిపెట్టాడు. ఆయన తన గేయాల్లోతెలుగు ,సంస్కృతపదాలను సమానంగా వాడారు.సంకీర్తలక్షణమనేసంస్కృతగ్రంథం,మంజరిద్విపదలోశృంగారవ ంజరి,ద్విపదరామాయణం,వెంకటాచలమహత్యం రచించారు.కాని వీటిలో చాలా లభ్యం కావటం లేదు.

అన్నమయ్య 1408 మే 9వతేదీ కడపజిల్లా రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో (సర్వధార సంవత్సరంలో)జన్మించాడు.ఆ ఇంటి పురోహితుడు 'ఘన విష్ణువు అన్నమాచార్య' అని నామకరణం చేసారు.ఏకసంథ గ్రాహి అయిన అన్నమయ్య ఇంటివద్దే విద్యను అభ్యసించారు.

అన్నమయ్య పసివాడుగా మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కుమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతిమీద జోలపాడనిదే నిద్రపోయేవాడు కాదు.తల్లి లక్కమాంబ భక్తిగీతాలు పాడుతుంటే పరవశించి పోయేవాడు. తండ్రి నారాయణసూరి కావ్యాలలో అర్థాలు వివరిస్తూవుంటే తానూ ఊ కొట్టేవాడు.ఇలా అన్నమయ్య శిశుప్రాయం వేంకటపతి మీద ధ్యానంతో గడిచింది.ఐదేళ్ల వయస్సులో తండ్రి ఉపనయనం చెయించాడు.

అన్నమయ్య ఆడిన మాటల్లా అమృతకావ్యంగ, పాడిందల్లా గానంగా భాసించేది. చిన్ననాటనే వేంకటపతి మీద వింత వింత సంకీర్తనలు ఆలపించేవాడు. కాని అన్నమయ్య సంకీర్తన రచనకు 16వ ఏట స్వామి ఆదేశం పొందాడు. వేంకటేశ్వరస్వామి ఆదేశం ప్రకారం అన్నమయ్య అప్పటి నుంచి రోజుకొక్క సంకీర్తన వ్రాయడం ప్రారంభించాడు. ఈ విషయం రాగిరేకులమీద చెక్కిన ఆయన సంకీర్తనల వల్ల స్పష్టమవుతున్నది. అన్నమయ్య చెన్నకేశవుని గుడిచేరి "బుజ్జి కేశవా" అని పిలిచేవాడు.

బుజ్జిబాలుని ముద్దు మాటలకు మురిసి చెన్నకేశవుడు చిరునవ్వులు చిందించేవాడు. అన్నమయ్య ఎప్పుడూ ఆటల్లో పాటల్లో మునిగి తేలేవాడు. చెరువు కట్టలమీద చేరి చెట్టుమీద పిట్టలతో గొంతు కలిపేవాడు. చిరుగాలుల సవ్వడికి మురిసేవాడు. చెరువులోని అలలలో ఉయ్యాలలూగే కమలాలను చూస్తూ గంతులేసేవాడు. వెన్నెల రోజుల్లో 'జాజర' పాడేవాడు.అన్నమయ్య మాటన్నా పాటన్నా ఆ వూరి వాళ్లు ఎంతో సంబరిపడిపోయే వాళ్లు.

నారాయణసూరిది పెద్ద కుటుంబం. అన్నమయ్య ఎప్పుడూ దండె భుజాన తగిలించుకొని పాటలు పాడేవాడు. ఒకసారి "గాలి పాటలు కట్టిపెట్టి అడవికెళ్ళి పశువులకింత గడ్డి తెచ్చిపడేయ్." ఏ విసుగులో వున్నాడో నారాయణసూరి కొడుకును కసిరినంత పనిచేశాడు. అన్నమయ్య కొడవలి భుజాన తగిలించుకొని అడవికి బయలుదేరాడు.

అన్నమయ్యకు అడవికి వెళ్ళడం అలవాటు లేదు. ఒక చెట్టు కింద చతికిలబడ్డాడు. తంబుర చేతిలోనే ఉంది. తీగలు సవరించి పాడబోయాడు. పక్కనే కొడవలి ఉంది. దాన్ని చూస్తూనే వచ్చిన పని గుర్తుకు వచ్చింది. లేచి చుట్టూ పరికించాడు. ఒక చోట పచ్చిక బాగా బలిసి ఉంది.

'పాపవల్లరుల శ్రీపతినామహేతి
నే పార దఋగు యోగీంద్రు చందమున '

అంటూ కొడవలితో పచ్చికను కోస్తున్నాడు. పచ్చిక కోస్తున్నా మనసంతా శ్రీహరి మీదనే ఉంది. అందుకే మరికొంత పచ్చికను కొయబోతున్న అన్నమయ్య ఒక్కసారి "అమ్మా!!" అని కేక పెట్టాడు. చిటికినవేలు తెగి రక్తం బొటబొటా కారుతున్నది. రక్తం చూస్తూనే కళ్లు తిరిగిపోయాయి. బాధతో మూలిగాడు. ఈ అవస్థకు కారణం ఎవరు? ఒక్కమారు తనబంధువుల్ని తల్లిదండ్రుల్ని గుర్తుకు తెచ్చుకున్నాడు. వేదనలో విరక్తి, భక్తి జన్మించాయి. వేదనలో వేదం ప్రభవించినట్లు ఈ సంఘటన అన్నమయ్య జీవితంలో భక్తిరసావేశానికి నాంది పలికింది. "అంతా అబద్ధం. తనకు ఎవ్వరూ లేరు. లౌకిక బంధాలతో తనకు పని లేదని అని చింతించి

**"తల్లియుదండ్రియు దైవంబు గురువు**
**నెల్ల సంపదలునై యెల్ల చందముల**
**ననుబ్రోచు శేశాద్రినాధుని,గొలిచి**
**మనియెద........."**

అని నిర్ణయించుకొంటాడు.

16వ ఏట మొట్ట మొదట తిరుమల శ్రీనివాసుని దర్శించారు.ఆయన కీర్తనలతో స్వామిని సేవించడం ద్వారా పూజారుల అభిమానం పొందారు.మునుస్వామి అనే వ్యక్తి ఆశ్రయం ఇచ్చాడు.అక్కడ ఆళ్వారుల అధ్యాత్మిక గ్రంథలను అధ్యయనం చేసారు. తల్లిదండ్రుల బలవంతంపై తిరిగి తాళ్లపాక చేరాడు.యుక్తవయస్సురాగానే తిమ్మక్క,

అక్కమ్మలను వివాహం చేసుకున్నారు.భార్యలతో కలిసి రెండోసారి తిరుమల వెళ్లారు.అప్పటినుంచి రోజుకో కీర్తన శ్రీవేంకటేశ్వరునికి సమర్పించేవారు. అలా పుంఖానుపుంఖాలుగా కీర్తనలు చెప్పేవారు. శఠగోపముని శిష్యరికం అనంతరం ఆయన సకల వైష్ణవ ఆగమనాలను అధ్యయనంచేసారు.కులగోడలను పగులగొట్టాలనేది ఆయన అభిమతం.

విజయనగరంలో దండనాధుడు సాళ్వనరసింహరాయలు అన్నమయ్య పదాలను చూసి ఆదరించారు. అనంతరకాలంలో పెనుకొండ ప్రభువు కాగానే అన్నమయ్యను ఆహ్వానించారు. ఆయన ఆస్థానంలో తగిన గౌరవం ఇచ్చారు.తనపై కీర్తనలను రాయమని అడిగాడు.'హరిని కీర్తించే నోట నరుని కీర్తించను' అని తిరస్కరించారు.దాంతో అన్నమయ్య ను ఖైదుచేసాడు పెనుకొండ ప్రభువు. ఆ తర్వాత రాజాస్థానం తనకు తగినది కాదని అక్కడ నుంచి తిరుమల చేరి జీవితశేషం వరకూ స్వామి సేవలో గడిపాడు.

పంచమాగమసార్వభౌముడు,ద్రవిడాగమ సార్వభౌముడు బిరుదాంకితుడైన అన్నమయ్య జీవితవిశేషాలు ఆయన మనవడు చిన్నన్న గ్రంథం వల్ల వెల్లడైనాయి. చిన్నన్న రచించిన ద్విపద కావ్యం అన్నమాచార్య చరిత్ర 1948లో ముద్రణ కావడంతో ఆయన వివరాలు ప్రపంచానికి తెలిసింది. ఆ రచనే మూలాధారం.అన్నమయ్య కీర్తనల కంటే ముందు కృష్ణమాచార్యుల,శివకవుల కీర్తనలు ఉన్నా అన్నమాచార్య కీర్తనలతో అవి మరుగున పడిపోయాయి. ఆయన నోటి నుంచి కీర్తనలు వచ్చినవి శిష్యులు వాటిని తాళపత్రగ్రంథస్తం చేసారు.

10వ శతాబ్దంలో కాశీలో తీవ్ర కరువు ఏర్పడడంతో అన్నమయ్య పూర్వీకులు దక్షిణాదిన నందవరం గ్రామానికి వలస వచ్చారు.అందుకే వారిని నందవరీకులంటారు.ఆ తర్వాత వారి వంశీయులు తాళ్లపాకలో స్థిరపడ్డారు.అన్నమయ్య తాత నారాయణయ్యకు చిన్నతనంలో చదువు అబ్బలేదు.గురువు

నిందించడంతో చనిపోవాలని చింతలమ్మ గుడిపక్కన ఉన్న పుట్టలో చేయి పెట్టాడు.రాత్రిపూట గ్రామదేవత చింతలమ్మ ఊరు పొలిమేరలో సంచరిస్తుందని గ్రామస్తుల నమ్మకం.ఆరోజు నారాయణయ్య పుట్టలో చేయి పెట్టడంతో చింతలమ్మ వచ్చి వారించిందని వారి వంశీకుల ఉవాచ. అప్పుడు ఆమె మీ మూడోతరంలో హరిఅంశతో కుమారుడు పుడతాడని చెప్పింది. అన్నమయ్య తండ్రి నారాయణ సూరి మహా పండితుడు.తల్లి లక్కమాంబ సంగీత విద్వాంసురాలు. వారు బిడ్డల కోసం

తిరుమల వెళ్లి శ్రీనివాసుని అర్చించారు.ధ్వజస్తంభం ముందు సాష్టాంగ నమస్కారం పెడుతున్నప్పుడు స్వామివారి నుంచి దివ్యవెలుగు లక్కమాంబ కడుపులో ప్రవేశించిందని చెబుతారు. స్వామివారి ఖడ్గం నందకమే అన్నమయ్య గా జన్మిచాడని భాగవతులు చెబుతారు.ఆయన భార్య తిమ్మక్క తొలి మహిళా కవయిత్రి. 'సుభద్రా పరిణయం' రచించారు. అన్నమయ్య కుమారుడు పెదతిరుమలాచార్యుడికి తాను దేహం చాలించిన తర్వాత ప్రతిరోజూ స్వామివారిని కీర్తించే బాధ్యత అప్పగించాడు.అన్నమయ్య సమాధి తిరుపతిలో ఉంది.

కలియగ దైవం శ్రీవేంకటేశ్వరుని భక్తాగ్రేశ్వరుడు అన్నమయ్య 1503 ఫిబ్రవరి 23 (దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ ద్వాదశి)న శ్రీనివాసునిలో ఐక్యమైనారు. 5 శతాబ్దాలు దాటినా ఆయన కీర్తనలు ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా రసరమ్యంగా ప్రజల నాలుకలపై నాట్యం చేస్తున్నాయి. శ్రీనివాసుని వైభవం ఉన్నంతవరకూ అన్నమయ్య కీర్తనలు అజరామరం.

**- యం.వి.రామారావు,8084129668**

# రాయలసీమ నీటి ఎత్తిపోతల పథకం కోసం నిజాలు చెప్పిన నీటిపారుదల శాఖ మంత్రి!

## గత ప్రభుత్వ విధానాలను విమర్శించాలని వచ్చే ఉంటారు కానీ పూసగొచ్చినట్లు అనుకోకుండానే నిజాలు చెప్పేశారు

నవతరం: విజయవాడ:రాజకీయాల్లో ఒక్కోసారి సీన్ సితార్ అవుతుంటుంది అనడానికి మంత్రి నిమ్మల రామానాయుడు గారి తాజా ప్రెస్ మీటే పెద్ద ఉదాహరణ. పాపం ఆయన ఉద్దేశం ఒక్కటే.. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో గత ప్రభుత్వాన్ని ఉతికి ఆరేయాలి, నిబంధనలు పాటించలేదని చెప్పాలి అని గట్టిగా ఫిక్స్ అయ్యి వచ్చారు. కానీ ఫ్లోలో ఆయన చెప్పిన మాటలు వింటే మాత్రం.. "అరె.. ఇదేదో జగన్ పనితనానికి సర్టిఫికెట్ ఇచ్చినట్టు ఉందే" అని సామాన్యుడికి కూడా అనిపించక మానదు. ఎందుకంటే ఆయన విమర్శ సారాంశం ఒక్కటే.. "అనుమతులు లేవు, కానీ పనులు మాత్రం జెట్ స్పీడ్ లో జరిపించారు" అని. ఇది విమర్శలా ఉందా? లేక ఇండైరెక్ట్ కాంప్లిమెంట్ లా ఉందా?నిజానికి ఏ కొత్త ప్రభుత్వం వచ్చినా.. "గత పాలకులు గాడిదలు కాశారు, తట్టెడు మట్టి కూడా ఎత్తలేదు, అంతా గ్రాఫిక్సు అని చెప్పడం ఆనవాయితీ. కానీ ఇక్కడ సీన్ రివర్స్. "ఎన్జీటీ వద్దంది, కేంద్రం ఆపమంది, అయినా సరే వినకుండా మొండిగా రెండు వేల కోట్ల పనులు చేశారు" అని మంత్రిగారు వాపోతున్నారు. అంటే శ్రీశైలంలో నీళ్లు అడుగంటిపోయినా సరే, ఢిల్లీ నుంచి వచ్చే పర్మిషన్ కాగితాల కంటే, సీమ రైతు కళ్లల్లో ఆనందమే ముఖ్యమని ఆనాడు జగన్ భావించారని మంత్రిగారే ఒప్పుకున్నట్లు




అయ్యింది. హాల్ టికెట్ రాలేదని ప్రిన్సిపాల్ గారు తిడుతుంటే, కుర్రాడు మాత్రం గోడ దూకి వెళ్ళి మరీ ఎగ్జామ్ రాసి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయినట్టు ఉంది ఈ వ్యవహారం.

ఇంకో తమాషా ఏంటంటే.. దాదాపు కిలోమీటర్ల కొద్దీ టన్నెల్ తవ్వేశారని, మెషినరీ తెచ్చేశారని మంత్రిగారు లెక్కలతో సహా వివరించారు. ఈ మాటలు విన్న సీమ జనం.. "ఓహో.. అయితే పేపర్ మీద సంతకాలు పెట్టడంలో లేట్ అయ్యిందేమో కానీ, గ్రౌండ్ లో పారలు మాత్రం ఆగలేదన్నమాట" అని సంబరపడిపోతున్నారు. అక్రమంగా కట్టారు అని చెప్పబోయి, అద్భుతంగా కట్టారు అనే అర్ధం వచ్చేలా మాట్లాడటం బహుశా మన తెలుగు రాజకీయాల్లోనే చూడగలం.

మొత్తానికి మంత్రిగారి విమర్శలు చూస్తుంటే ఒక సామెత గుర్తొస్తోంది. అత్తగారు కోడలిని తిడుతూ.. "వంట గదిలో సామాన్లు సర్దలేదు కానీ, వంట మాత్రం అద్భుతంగా చేసింది" అని కంప్లైంట్ ఇచ్చినట్టుంది. రూల్స్ బుక్ పక్కన పెడితే.. పని జరిగిందా లేదా అని చూసేవాడికి మాత్రం మంత్రిగారి మాటలు జగన్ కు ఫుల్ మార్కులు వేయించేలానే ఉన్నాయి. పాపం నిమ్మల వారు వేసింది పొలిటికల్ బాంబ్ అనుకున్నారు, కానీ అది కాస్తా పొగడ్తల పూలదండలా మారి జగన్ మెడలో పడింది.

అప్పటి జగన్ ప్రభుత్వం ముందుకెళ్లినవిధానంపూర్తి వివరాలుకూడా అధికారికంగా ఉన్నవి. నేటి ప్రభుత్వం ఆ ప్రాజెక్టు కోసం విమర్శించాలన్న గ్రౌండ్ లెవెల్ లో చేసిన పని అభివృద్ధి అన్నీ కూడా రికార్డ్ ఫార్ములాను ప్రాక్టికల్గా కూడా అక్షరాలా ఉండడం అందుకు కారణం కూడా. ఏదేమైనప్పటికీ సాక్షాత్ సంబంధిత శాఖ మంత్రి గత ప్రభుత్వము జెట్ స్పీడ్ తో పనులు జరిపింది అని చెప్పడం ప్రతిపక్షానికి కొంత ప్రతిపక్షానికి కొంత ఊరట నిస్తుంది.






## సమస్యలు పరిష్కరించండి

### ::: బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ

కుత్బుల్లాపూర్, నవతరం: కొంపల్లి డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు బీఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి. డివిజన్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి సుభాష్ నగర్ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దాలని డిప్యూటీ కమిషనర్లను కోరారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ గా ఉండే డివిజన్లు పునర్విభజనలో భాగంగా ఇప్పుడు కొంపల్లి సర్కిల్ గా ఏర్పాటు అవడంతో కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి. అలాగే ఎస్సార్ నాయక్ నగర్ లో జీహెచ్ఎంసీ పార్కుకు సంబంధించి సమస్యలు ఉన్నాయని అందులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆలూరి వెంకట శేషాచారి, గుబ్బల లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. అలాగే పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని ఎస్సార్ నాయక్ నగర్ తో పాటు పలు బస్తీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీలో పర్యటించి సమస్య పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిషోర్, గోవిందస్వామి, సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి నిమిషం వరకు ఉత్కంఠ

**హెూరా హెూరీగా కొనసాగిన పోటీలు.. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**ప్రత్యేకంగా పోటీలను వీక్షించిన రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హనుమంత్ రెడ్డి**

**అత్యంత వైభవంగా ముగిసిన సిజిఆర్ ట్రస్ట్ ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు**

**ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.. ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డిని అభినందించిన ప్రముఖులు**















గుమ్మడిదల మున్సిపాలిటీనవతరం :- సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల క్రీడా ఆవరణలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్ఫూర్తితో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలు చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా కొనసాగి అత్యంత వైభవంగా ముగిశాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో ప్రతి మ్యాచ్ హెూరా హెూరీగా కొనసాగింది. చివరి క్షణం వరకు ఫలితం తేలని స్థాయిలో ప్రత్యర్థి జట్లు నువ్వా నేనా అన్నట్టుగా పోరాడాయి.

సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పురుషులతో పాటు మహిళలకు కూడా ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల యువతతో పాటు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. కబడ్డీ, వాలీబాల్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగడంతో క్రీడా ఆవరణ ప్రేక్షకులతో కిటకిటలాడింది.

ఈ పోటీలను రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హనుమంత్ రెడ్డి ప్రత్యేకంగా వీక్షించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు జరగడం వల్ల యువతకు మంచి అవకాశాలు లభిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఆయన హాజరుతో పోటీలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

సోమవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామి వివేకానంద యువతకు చూపిన మార్గం నేటి తరానికి ఎంతో అవసరమని, క్రీడలతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సరైన దిశ చూపించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతిగా 50 వేల రూపాయలు, రెండో బహుమతిగా 30 వేల రూపాయలు, మూడో బహుమతిగా 20 వేల రూపాయలు, నాలుగో బహుమతిగా 10 వేల రూపాయలను అందజేశారు. పోటీల నిర్వహణలో సహకరించిన నిర్వాహకులు, రిఫరీలు, స్వచ్ఛంద సేవకులను కూడా ప్రత్యేకంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నేటితరం యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, మనశ్శాంతి, స్నేహభావం పెరుగుతాయని తెలిపారు. సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలకు భవిష్యత్తులోనూ అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

కార్యక్రమం ముగింపు సందర్భంగా పలువురు ప్రముఖులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డిని, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల వైపు నడిపించేలా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

వాలీబాల్ పోటీల్లో మైత్రి ఫౌండేషన్ గుమ్మడిదల జట్టు ప్రథమ స్థానం సాధించగా, ఇంద్రకరణ్ టీం గుమ్మడిదల ద్వితీయ స్థానం, దాచారం టీం తృతీయ స్థానం, యాదవ టీం నాలుగో స్థానంలో నిలిచాయి. కబడ్డీ పోటీల్లో సిఎన్ఆర్ అనంతారం జట్టు ప్రథమ స్థానం దక్కించుకోగా, రైతు సంఘం గుమ్మడిదల రెండో స్థానం, రెడ్డి సంఘం, తెలంగాణ పోలీస్ అకాడమీ మూడో స్థానంలో నిలిచింది.

మహిళల విభాగంలో నిర్వహించిన పోటీలకు కూడా మంచి స్పందన లభించింది. స్వామి వివేకానంద జయంతితో పాటు క్రీడా పోటీల నిర్వహణ గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో పండగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో ప్రధానవక్తగా ప్రముఖులు బ్రహ్మం హాజరై యువతకు తన సందేశాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పటాన్చెరు బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి,మాజీ జెడ్పిటిసికుమార్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, దేవేందర్ రెడ్డి,కబడ్డీ జిల్లా కన్వీనర్ ముక్తార్ జానీ,వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ, రవీందర్ చారి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్,శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, వేణు, రాజు, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ట్రస్టు సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సంక్రాంతివేళ 'చైనా మాంజా'పై ఉక్కుపాదం





## జీడిమెట్లలో మాంజా సీజ్, నలుగురిపై కేసు నమోదు

జీడిమెట్ల, నవతరం: సంక్రాంతి పండుగ వేళ పతంగుల సందడి మొదలైన వేళ, ప్రాణాంతకమైన 'చైనా మాంజా'పై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ప్రభుత్వ నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పటికీ, గుట్టుచప్పుడు కాకుండా వీటిని విక్రయిస్తున్న వారిపై సైబరాబాద్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ?జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా జనవరి 8 నుంచి 12 వరకు నిర్వహించిన దాడుల్లో సుమారు 15 వేల రూపాయల విలువైన 15 మాంజా బాబిన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ?నిషేధిత దారాన్ని విక్రయిస్తున్నట్లు గుర్తించి నలుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

**ఎందుకీ నిషేధం - సిఐ మల్లేష్ వివరణ:**

చైనా మాంజా (నైలాన్ లేదా సింథటిక్ దారం) ప్రాణ సంకటంగా మారిందని సిఐ మల్లేష్ హెచ్చరించారు. "సాధారణ పత్తి దారంతో పోలిస్తే, ఈ నైలాన్ దారానికి గాజు ముక్కలు, లోహపు పొడిని పూతగా పూస్తారు. ఇది అత్యంత పదునుగా ఉండి మనుషుల గొంతులు కోయడమే కాకుండా, పక్షులు, జంతువుల మరణానికి కారణమవుతోంది. పర్యావరణానికి కూడా ఇది తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు."

**తల్లిదండ్రులకు పోలీసుల విజ్ఞప్తి**

పండుగ పూట విషాదాలు చోటు చేసుకోకుండా ఉండాలంటే తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు కోరారు. పిల్లలకు ప్రమాదకరమైన సింథటిక్ దారాలకు బదులు, సంప్రదాయ నూలు దారాలనే కొనివ్వాలని సూచించారు. మీ పరిసరాల్లో ఎవరైనా నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే ?డయల్ 100 సమాచారం అందించాలని సీఐ కోరారు.





# ఆకట్టుకుంటున్న బమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు

**అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్**

**పండగ తర్వాత ప్రారంభానికి సిద్ధం చేయాలంటూ ఆదేశం**







హైదరాబాద్, నవతరం: పాతబస్తీలోని బమ్ - రుక్న్ - ఉద్ - దౌలా చెరువు సర్వాంగ సుందరంగా మారింది. తుది దశకు వచ్చిన అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం రాత్రి పరిశీలించారు. దాదాపు రెండు కిలోమీటర్లు ఉండే చెరువు గట్టుపై నడుచుకుంటూ వెళ్తూ పలు సూచనలు చేశారు. స్థానికులతో మాట్లాడి .. వారి సూచనల మేరకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. చెరువు చుట్టూ లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. చాలా స్పష్టంగా కనిపించేలా సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో వస్తున్నందున వారికి అనువైన వ్యాయామ పరికరాలను సమకూర్చాలన్నారు. చెరువు చరిత్రను చెపుతూ ప్రవేశ మార్గం వద్ద శిలాఫలకం అభివృద్ధి చేయాలన్నారు. ఔషధ గుణాలున్న నీటితో నిజమల కాలంలో అలరారే చెరువు కనుక చెరువు చుట్టూ మెడిసినల్ ప్లాంట్స్ నాటాలన్నారు. పిల్లలు, పెద్దలు భద్రంగా.. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఎంజాయ్ చేసేలా చెరువు పరిసరాలు తీర్చి దిద్దాలన్నారు. మిగిలిన పనులను పూర్తి చేసి పండగ తర్వాత ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు.

# ఇల్లందుల వెంకటేశ్వరరావు పార్థివదేహానికి నివాళి

**వైరా నియోజకవర్గ**

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు**



వైరా, జనవరి 13,నవతరం: జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామ పంచాయతీ చెందిన ఇల్లందుల సత్యంబాబు తండ్రి ఇల్లందుల వెంకటేశ్వరరావు మరణించిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వెంకటేశ్వరరావు కొడుకులను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. వెంకటేశ్వరరావు కోల్పోయిన బాధ నుంచి త్వరగా కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారు జూలూరుపాడు మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి రామారావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది: బండి సంజయ్



**ఈ పథకం ద్వారా ఉపాధి హామీ కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందన్న బండి సంజయ్**

**తెలంగాణ రాష్ట్రంలో రూ.340 కోట్లు ఇస్తున్నట్లు వెల్లడి**

**రైతులకు న్యాయం చేసేలా ఈ పథకం తెచ్చినట్లు వెల్లడి**

'వీబీ జీరామ్ జీ' పథకం ద్వారా ఉపాధి కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు లభిస్తాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఉపాధి హామీ పథకం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ'ని ప్రవేశపెట్టడంపై విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆయన మరోసారి స్పందించారు. ఈ పథకం ద్వారా ఉపాధి హామీ కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం ఉండదని ఆయన స్పష్టం చేశారు. గతంలో కంటే ఈ పథకానికి అదనంగా రూ.17 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం అమలుకు అదనంగా రూ.340 కోట్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు న్యాయం చేకూరే విధంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవని, దీనివల్ల కూలీలు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.

# చైనా మాంజా వినియోగం... హైదరాబాద్ సీపీ సజ్జనార్‌కు మానవ హక్కుల కమిషన్ నోటీసులు



**చైనా మాంజాకు సంబంధించి వెంటనే నివేదిక ఇవ్వాలని సీపీకి ఆదేశం**

**మాంజా అమ్మకాలు, వినియోగాన్ని అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై నివేదిక కోరిన హెచ్ఆర్సీ**

**ఫిబ్రవరి 26 లోగా నివేదిక అందించాలన్న మానవ హక్కుల సంఘం**

చైనా మాంజాకు సంబంధించి హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్‌కు తెలంగాణ మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. రామారావు ఇమ్మానేని అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. చైనా మాంజాకు సంబంధించి తక్షణమే నివేదిక సమర్పించాలని సీపీని ఆదేశించింది. సంక్రాంతి పండుగ సమ యంలో చైనా మాంజా ప్రాణాంతకంగా మారుతోన్న విషయం తెలిసిందే. ఈ అంశంపై న్యాయవాది రామారావుతో పాటు పలువురు ఇతర న్యాయవాదులు మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మాంజా అమ్మకాలను, వినియోగాన్ని నిరోధించడానికి తీసుకుంటున్న చర్యలపై సమగ్ర నివేదికను అందించాలని సీపీని మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. ఫిబ్రవరి 26వ తేదీలోగా పోలీసులు చేపట్టిన చర్యల నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. చైనా మాంజా నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారవుతుంది. ఈ దారానికి గాజు ముక్కల పొడిని అద్దుతారు. ఈ దారంతో పతంగులను ఎగురవేసిన సందర్భాలలో పక్షులు గాయపడటం, కొందరు మనుషులు కూడా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. బైకులపై వెళ్లేవారికి ఈ దారం మెడకు తగిలితే ప్రమాదకరంగా పరిణమించి కోసుకుపోయే అవకాశం ఉంది. ఇటీవల చైనా మాంజా కారణంగా పలువురు మరణించారు. ఈ నేపథ్యంలో చైనా మాంజా వినియోగంపై మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది.



సంక్రాంతి పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను కలిసి శాలువాతో సన్మానించిన పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు కుత్బుల్లాపూర్ బిజెపి కన్వీనర్ జెకే శేఖర్ యాదవ్, కార్పొరేటర్ రావుల శేషగిరి, సుబ్బారావు, ప్రసాద్, చక్రధర్, నాగరాజు, గండి రాజు యాదవ్, తదితరులు. -నవతరం, హైదరాబాద్



## జగ్గన్న తోట ప్రభల తీర్థం రాష్ట్ర పండుగగా ప్రకటించిన సందర్భంగా నూతన గీతం ఆవిష్కరణ

నవతరం, అంబాజీపేట: కోనసీమకు చెందిన ఉపాధ్యాయుడు మామిడిశెట్టి బాలాజీ రచించిన ప్రత్యేక గీతాన్ని జగ్గన్నతోటలో పి గన్నవరం శాసనసభ్యులు గడ్డి సత్యనారాయణ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏకాదశ రుద్రుల ప్రభల తీర్థం నిర్వహించే 11 గ్రామాల పెద్దలు పాల్గొన్నారు. గీత రచయిత మామిడిశెట్టి బాలాజీ ని గ్రామల పెద్దలందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మట్టపర్తి సూర్యప్రకాశరావు, సిరిగినీడి వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, గణపతి వీర రాఘవులు, మట్టపర్తి చంద్రశేఖర్, వీరిన గోపాలం, మొదలైన వారు పాల్గొన్నారు.

**మిమ్మల్ని వెంటాడుతున్న కష్టాలన్నీ భోగిమంటల్లో మాడి మసవాలి, కొత్త ఆనందాలతో మీ జీవితం వెల్లివిరియాలి... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, నవతరం దినపత్రిక పాఠకులకు, శ్రేయోభిలాషులకు, పాత్రికేయులకు భోగి శుభాకాంక్షలు**

**- లింగం శ్రీకాంత్ ముదిరాజ్**
**నవతరం తెలంగాణ**



## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ::: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్



హైదరాబాద్, జనవరి 13, నవతరం : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలతో మూడు రోజులపాటు సంక్రాంతి వైభవం కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పల్లెలన్నీ రంగవల్లులు, గొబ్బెమ్మలతో నిండి ప్రకృతి రమణీయతను సంతరించుకుంటాయని కేసీఆర్ తెలిపారు. సంక్రాంతి శోభతో రాష్ట్రవ్యాప్తంగా సంతోషాలు వెల్లివిరుస్తాయని అన్నారు. దక్షిణం నుంచి ఉత్తరాయణానికి సూర్యుడు ప్రవేశించే మకర సంక్రాంతి పర్వదినం, హిందూ శాస్త్ర పురాణాల్లో ప్రత్యేకతను సంతరించుకున్నదని కేసీఆర్ తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన వ్యవసాయాభివృద్ధిని ఈ సందర్భంగా స్మరించుకున్న కేసీఆర్, రాష్ట్ర వ్యవసాయరంగం, రైతాంగ సంక్షేమం తిరిగి గాడినపడి, తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# నిజామాబాద్ జిల్లాలో మీడియా ప్రతినిధులపై కేసులు

నిజామాబాద్, జనవరి 13,నవతరం: నిజామాబాద్ జిల్లాలో ఓ హోటల్ మేనేజ్ మెంట్ యాజమాన్యాన్ని బెదిరించిన అంశంలో మీడియా ప్రతినిధులపై కేసులు నమోదు అయ్యాయి. టీవీ9 స్టాఫ్ రిపోర్టర్ దివాకర్ గౌడ్, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ఆంజనేయులు, అక్షర టుడే(వెబ్ సైట్) ఎడిటర్ విజయ్ తో పాటుగా మరో ఇద్దరు వీరి అనుచరులపై బెదిరింపుల కేసులు నమోదు చేశారు. పోలీస్ కమిషనర్ పేరు చెప్పి హోటల్ మేనేజ్ మెంట్ యాజమాన్యం వద్ద డబ్బులు లాగినట్లుగా ఆరోపణలు రావడంతో సీపీ ఆదేశాలతో ఫోన్ చేశారు.



# అత్యంత ఘనంగా జరిగిన సూపర్‌స్టార్ కృష్ణగారి కాంస్య విగ్రహావిష్కరణ

భారతీయ సినీ పరిశ్రమకి అపూర్వమైన సేవలు అందించిన పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ గారి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో అత్యంత ఘనంగా జరిగింది. కృష్ణ గారి మనవడు ఘట్టమనేని జయకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణగారి సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, అగ్ర నిర్మాత అశ్వినిదత్, సినీ రాజకీయ ప్రముఖులు, సూపర్ స్టార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణ గారికి ఘన నివాళులు అర్పించారు. సుధా స్వామి బుజ్జి జితేంద్ర ముగ్గురు రెండు సంవత్సరాలుగా చాలా కష్టపడి అనుమతులు తీసుకుని ఈ విగ్రహాన్ని కట్టించడం అహర్నిశలూ కష్టపడి ఈ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం అభినందనీయం. కృష్ణ గారికి ఈ ప్రాంతం మీద ఎంతో అభిమానం ఉంది. ఆయన తొలి చిత్రం అలంకార్ థియేటర్లో రిలీజ్ అయింది. అగ్నిపర్వతం లాంటి బ్లాక్ బస్టర్ అప్సర థియేటర్ లో అద్భుతంగా ఆడింది. ఇక్కడున్న ప్రతి థియేటర్ తో ఆయనకి మరపురాని గుర్తులున్నాయి. అశ్విని దత్ గారికి మా కుటుంబంలో ప్రత్యేకమైన స్థానం ఉంది. కృష్ణ గారితో అనేక బ్లాక్ బస్టర్ సినిమాలు తీశారు. మహేష్ బాబు గారిని రాజ కుమారుడుతో పరిచయం చేశారు. ఈరోజు జయకృష్ణని పరిచయం చేస్తూ శ్రీనివాస మంగాపురం సినిమా చేస్తున్నారు. కృష్ణ గారి ఆశీర్వాదంతో మీ అందరి ఆశీర్వాదం అభిమానం జయకృష్ణ బాబు మీద ఉండాలని కోరుతున్నాను అన్నారు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు.



# అత్యంత అరుదైన ఘనత సాధించిన పవన్‌కళ్యాణ్



పవన్ కళ్యాణ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. సినీ రంగంలో నటుడిగా చెరగని ముద్ర వేశారు. నటుడిగా మాత్రమే కాకుండా రచయితగా, దర్శకుడిగా, స్టంట్ కోఆర్డినేటర్ గా, కొరియోగ్రాఫర్ గా, గాయకుడిగా ఇలా పలు విభాగాల్లో తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రజా నాయకుడిగా మన్ననలు పొందుతున్నారు. మార్షల్ ఆర్ట్స్ లోనూ ప్రావీణ్యులైన పవన్ కళ్యాణ్, ఓ అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్నారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందడం ద్వారా ఒక గొప్ప అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన క్రమశిక్షణతో సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆయన చూపిన నిరంతర, దీర్ఘకాలిక అంకితభావాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థలు, పవన్ కళ్యాణ్‌కు పలు ప్రతిష్ఠాత్మక గౌరవాలు అందించాయి. జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదవ డాన్) పురస్కారం లభించింది. అలాగే, జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్ క్లాన్'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. ఇది జపాన్ వెలుపల చాలా అరుదుగా లభించే గౌరవం.



# నారి నారి నడుమ మురారి హిలేరియస్ ట్రైలర్ రిలీజ్

చార్మింగ్ స్టార్ శర్వా పర్ఫెక్ట్ సంక్రాంతి ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారితో అలరించబోతున్నారు. జనవరి 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. సామజవరగమన ఫేమ్ కామెడీ మాస్ట్రో రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం టీజర్, మొదటి రెండు పాటల ద్వారా భారీ అంచనాలను పెంచింది. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. శర్వానంద్ రెండు డిఫరెంట్ టైమ్‌లైన్లలో, రెండు ప్రేమకథల్లో రెండు స్టైలిష్ లుక్స్‌లో కనిపించి తన కామిక్ టైమింగ్, డైనమిక్ షేడ్స్‌తో అదరగొట్టారు. సాక్ష వైద్య తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంటే, సంయుక్త కథకు మరింత స్పైస్ యాడ్ చేసింది. శర్వానంద్ తండ్రిగా నరేష్ మరోసారి తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు సత్య, సునీల్, సుదర్శన్, సంపత్ రాజ్ ల కామెడీ నవ్వుల వర్షం కురిపిస్తుంది. దర్శకుడు రామ్ అబ్బరాజు క్లిన్ అండ్ ఎంగేజింగ్ కామెడీని అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చారు.



# హాయిగా నవ్వించే అసలైన పండగ సినిమా సంక్రాంతి'

'సంక్రాంతి' పండుగలోని ఎనర్జీ అంతా 'అనగనగా ఒక రాజు' సినిమాలో ఉంటుంది. ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించే సినిమా ఇది. ఫ్యామిలీ అంతా హాయిగా కలిసి చూసే పర్‌ఫెక్ట్ పండుగ సినిమా అనమాట. బుకింగ్స్ చాలా బావున్నాయి. మిమ్మల్ని తప్పకుండా అలరించే సినిమా అవుతుంది.' అని హీరో నవీన్ పొలిశెట్టి చెప్పారు. ఆయన కథనాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'. మీనాక్షి చౌదరి కథనాయిక. మారి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఈ నెల 14న సంక్రాంతి కానుకగా సినిమా విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడారు. తామంతా ఇష్టంతో కష్టపడి చేసిన సినిమా ఇదని, సినిమా చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉంటారనీ, మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నామని కథనాయిక మీనాక్షి చౌదరి అన్నారు. బాధలన్నింటినీ మరపించి, రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే పర్‌ఫెక్ట్ సంక్రాంతి చిత్రమిదని డైరెక్టర్ మారి నమ్మకంగా చెప్పారు. 'ఇదో గోదావరి నేపథ్యంతో కూడిన అందమైన కథ. నవీన్ శైలిలో సరదాగా ఉంటుంది. సినిమా ఎంత నవ్విస్తుందో, చివర్లో అంత ఎమోషన్‌కి గురిచేస్తుంది. ఈ గ్రామీణ చిత్రంలో చిన్న పొలిటికల్ సెటైర్ కూడా ఉంటుంది. అన్ని అంశాలతో కూడిన అసలైన పండుగ సినిమా ఇది.' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ పేర్కొన్నారు. ఇంకా బాలనటుడు రేవంత్ కూడా మాట్లాడారు.

WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com